File No. 27
Dept. of Information and Public Relations, Hyd. A.P.

Regd No. H 91

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Estd 1926

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

10405

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడిగా పీ	7	పైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

మంజు ట్యుటోరియల్ కాలేజి
ఈసామియా బజార్ (బస్సు స్టాపు వద్ద) హైదరాబాదు
ఉన్నత విద్యావంతులు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందముతో, అత్యంత శ్రద్ధానక్తులతో బోధన గరపి, ఇళ్ళకడ చదివినవారు, ఇంతకు ముందు నూటికి నూరుమంది ఉత్తీర్ణులు అవడానికి దోహదము చేసిన విద్యా సంస్థ హెచ్. యస్. సి. ఆంధ్ర మెట్రిక్; 12వ తరగతి; బి. ఏ; బి. ఎస్సీ; (గణితము) తరగతుల వారికి ఉత్తమ బోధన. ఈ పరీక్షలలో తప్పిన వారికి పై వారమే తరగతులు ప్రారంభం.
ప్రొఫెసర్ కె. యస్. రాఘవన్
ప్రిన్సిపాల్
[రిటైర్డ్ ప్రిన్సిపాల్ హైదరాబాదు సాయంకాలాశాల]

సంపుటి 17 సంచిక 337 • హైదరాబాదు 22—12—1964 మంగళవారం • 4 పేజీలు 7 పైసలు

బంగారం కంట్రోలు ఉత్తర్వులలోని వివిధ నిబంధనల సడలింపు

జాయింట్ కమిటీ నివేదికతో స్వర్ణ నియంత్రణ బిల్లు ఆర్థికమంత్రిచే లోకసభకు సమర్పణ

పాత ఆభరణాల పునర్నిర్మాణానికి వన్నె నిబంధన మినహాయింపు

న్యూఢిల్లీ, డిసెం 21

జాయింట్ కమిటీ నివేదిక మేరకు బంగారు కంట్రోలు బిల్లును పరిశీలనకు సమర్పిస్తూ స్వర్ణ నియంత్రణ ఉత్తర్వులను ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోకసభలో సమర్పించారు.

పథ్నాలుగు కార్యాలయ్యల బంగారు నిబంధన అమలులో ఉండగలదని ఆర్థిక మంత్రి సృష్టీకరించినప్పటికీ కొన్ని సవరణలకు మాత్రంవారు అంగీకరించారు. వీటిలో, ఆభరణాలు చేయుటకు స్వర్ణకారులు తమవద్ద వంద గ్రాములకన్న ఎక్కువ బంగారము ఉంచుకొనకూడదన్న నిబంధనలు సడలించడం మొదలగునవి ఉన్నవి.

ప్రస్తుతం స్వర్ణకారులు లెక్కలు సమర్పించవలసిన పద్ధతి మరికొంత సులువు చేయవలెనన్న సూచనకూడా చేయబడినదని ఆర్థికమంత్రి అన్నారు. స్వర్ణకారులు పాత ఆభరణాలు చెడగొట్టి కొత్త ఆభరణాలు తయారు చేసేటప్పుడు వారివద్ద కొన్ని సందర్భాలలో ఒకే పరియాయం వంద గ్రాములకుమించిన బంగారం ఉండేఅవకాశం ఉన్నదనే సూచనపై వంద గ్రాములకన్న ఎక్కువ ఉండకూడదనే నిబంధన సడలించవలయునని సంకల్పించడము జరిగినదని శ్రీ టి. టి. కె వివరించారు. ఉత్తర్వులలో విధించబడిన నిబంధనప్రకారం వెల్లడించవలసినంత మొత్తం కన్నతక్కువ మొత్తములో బంగారం దగ్గర ఉన్న పైచేటు వ్యక్తులు దానిని చెడగొట్టి వరలు చేయించుకొనదానికిగానీ అమ్ముకొనదానికిగానీ అనుమతి కోరటము జరిగినదని శ్రీ టి-టి-కృష్ణమాచారి అన్నారు ఈ సలహాలన్నింటిని తాము అంగీకరిస్తున్నామని అవసరమైనచోట సవరణలు ప్రతిపాదించగలమని ఆర్థిక మంత్రి అన్నారు.

జాయింటు కమిటీ నివేదికలో అక్కడక్కడ కొన్ని అనుమతి పత్రాలలో చెలరేగిన సమస్యలు సమాధానం ఇవ్వడములోనే ఆర్థికమంత్రి తమ ప్రసంగము అధిక భాగాన్ని వినియోగించారు.

14 కార్యరట్ల నిబంధనే తీవ్ర విమర్శకు కారణ భూతమైనదని ఆర్థిక మంత్రి అన్నారు. ఈ నిబంధనే రద్దు చేస్తే బంగారము కంట్రోలు ఉత్తర్వులు ఉద్దేశ్యమే నిష్ప్రయోజనం అవగలదని ఆర్థికమంత్రి అన్నారు.

బంగారము దిగుమతి చేసుకొనడం "ఆచరణ యోగ్యము కానిదని" అని ఆర్థికమంత్రి అన్నారు. వ్యక్తులవద్ద ఉండే బంగారానికి ఒక పరిమితిని నిర్ణయించడముకూడా కష్టముతో కూడుకొనిన పనియనీ ఇలాంటి నిబంధన పరిపాలన చిక్కులతోకూడా దోహదకారి కాగలదని ఆయన తెలియజేశారు

ధరలు అదుపులోపెట్టి పంపిణీచేయడానికి సంస్థ ఏర్పాటు చేయవలయునన్న సూచన కూడా ఆచరణ సాధ్యం కాదన్నారు.

బిల్లులో అనేక నిబంధనలను జాయింటుకమిటీ చాలావరకు సుళువు చేసినదని ఆర్థికమంత్రి తెలియజేశారు.

తక్కువ మెరుగు బంగారములోనే తాము నగలుచేయవచ్చునని వైదొలగిన స్వర్ణకారులు ప్రస్తుతము భావిస్తున్నారని అయితే వారు పాతనగలు చెడగొట్టి మళ్ళీ వేరేనగలు చేసే సందర్భములో ఎటువంటి బంగారమైనప్పటికీ నిషేధము లేదని ఇప్పుడు స్పష్టపరచబడినదని ఆర్థికమంత్రి తెలిపారు.

సర్టిఫికెట్లుతోనే స్వర్ణకారులు రక్షణ నిబంధనలకింద వచ్చేసంవత్సరం మార్చి 31 వ తేదీలోపునే దరఖాస్తు పెట్టుకొనవలయునని నిర్ణయించబడినదనీ ఐతే కొన్ని ప్రత్యేక సందర్భాలు ఏమైనాఉంటే ఇప్పుడుకూడా సర్టిఫికెట్లకు దరఖాస్తులు ఆమోదించే అధికారము కంప్ట్రోలరు అధికారికిఇవ్వటము జరిగినట్లు కృష్ణమాచారి తెలియజేశారు.

పాత నగలనుండి కొత్తనగలేసేసదుపాయం కొనసాగినప్పటికీ, నేరంము కొత్తగా తయారుచేయబడే వరలు ఏ వన్నెలో ఎంతశాతంలో ఉండవలయునన్న నిబంధనలు కేంద్రప్రభుత్వము ఇప్పుడు నిర్ణయించవలసియున్నదని మంత్రి తెలియజేశారు.

దేవాలయాల విషయంలో నిబంధనలు సడలించబడినవనీ కానుకగా సమర్పించటానికి ఏవన్నె బంగారమైనను ఎట్టి నిర్బంధాలు ఉండవని ఆయన అన్నారు.

ఆభరణాల నిలువ వెల్లడించవలసి రావచ్చుననే భయం కూడ కొందరికి ఉన్నదనీ, ఇప్పుడు సవరించబడిన నిబంధనప్రకారం ఒక వ్యక్తి అధీనంలో 25 వేల రూపాయల నిలువకు మించిన లేక ఒకకుటుంబంలో 50 వేల రూపాయల నిలువకుమించి బంగారు ఆభరణాలు ఉన్నవత్రలో అలాంటివారు మాత్రమే వెల్లడించవలసియుంటుందని మిగతావారికి ఈ వెల్లడింపులో నిమిత్తంలేదని ఆర్థిక మంత్రి స్పష్టీకరించారు.

హెచ్.ఎస్.సి; హెచ్.ఎస్.సి. మల్టిపర్పస్ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, డిసెం 21

సెకండరీ విద్యాబోర్డు నిర్వహించిన హెచ్.ఎస్.సి, హెచ్. ఎస్. సి. మల్టిపర్పస్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు ఈ దిగువ ఇవ్వబడుతున్నాయి:

ఈ సప్లిమెంటరీ హెచ్.ఎస్.సి. పరీక్షలకు 1560 మంది హాజరుకాగా ప్రథమ శ్రేణిలో ఒకరు, ద్వితీయశ్రేణిలో 156 గురు, తృతీయశ్రేణిలో 1842 మంది, కంపార్టుమెంటల్‌గా 2555 మంది-మొత్తం 2595 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా శాతం 24.5.

హెచ్. ఎస్. సి.

ప్రథమ: 7306.

ద్వితీయశ్రేణి: 107 253 328 38 41 44 45 52 56 77 81 95 96 98 444 754 886 1051 1655 81 1722 68 1819 21 33 51 52 92 2025 64 71 2109 10 25 33 51 2212 95 2360 65 80 2442 2542 5477 96 97 98 2668 97 2720 21 26 47 80 2820 42 51 2923 3076 90 3261 71 79 3315 16 3523 80 88 4720 23 5051 63 5103 4 5 6 8 14 29 30 31 91 92 95 5242 57 94 5440 5550 84 5621 35 82 5729 43 52 53 55 5658 59 61 6214 24 6387 6712 6841 6915 7019 7259 7470 7624 7884 92 8054 8349 90 95 8467 8776 8810 13 14 8924 9164 9200 82 9647 9789 90 9855 9943 55 69 10078 10898 11189 99 11733 63 71 11813 14 34 82 11923 75 98 12240 85 96 12392 93 96 12492.

తృతీయ శ్రేణి: 6 36 60 63 64 118 23 37 52 59 60 61 63 64 66 69 70 85 91 95 213 14 15 17 21 27 32 35 36 37 39 40 44 45 51 52 54 55 56 57 60 63 98 305 9 10 11 12 16 18 19 29 30 32 33 34 35 36 37 40 43 46 48 49 51 57 64 73 79 80 87 89 90 93 97 99 402 3 4 5 6 7 10 11 12 13 14 15 17 18 19 20 21 23 24 27 33 38 41 42 43 47 51 79 85 94 508 40 42 43 44 48 50 83 93 99 618 74 76 77 84 94 713 20 21 23 24 25 32 38 41 43 62 63 64 66 68 70 72 88 90 91 95 815 22 39 41 42 45 55 903 4 7 8 11 12 26 35 37 55 61 62 68 1001 13 19 20 39 40 74 1116 29 34 44 56 57 60 61 65 1200 15 20 21 22 26 34 43 78 84 97 1302 4 6 12 21 43 51 52 54 65 66 69 1407 8 38 41 52 53 54 62 68 86 88 89 1502 22 29 44 45 54 59 84 97 1637 56 64 86 87 91 94 1702 17 20 21 23 35 37 38 42 51 59 60 61 63 82 86 88 92 94 1816 18 25 26 28 30 34 37 38 41 42 43 47 50 53 54 56 57 62 63 68 76 81 82 87 90 91 95 1905 6 28 50 66 97

(8వ పేజీ చూడుడు)

ఐ.ఎన్.టి.యు.సి. 15 వ వార్షికసభలు

పాట్నా డిసెం 21

డిసెంబర్ 30,31వ తేదీలందు హైదరాబాదులో భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ 15 వ వార్షికసభలు జరుగుతవి.

ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రి ఈ సభలను ప్రారంభిస్తారు.

ద్వారం మృతిపట్ల యువతీమండలిలో సంతాప సభ

హైదరాబాద్, డిసెం 21

ఆంధ్ర యువతీమండలి ఆధ్వర్యములో స్వర్గీయ శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు మృతికి నిన్న సంతాప సభ జరిగింది. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖామాత్యులైన శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు. నగరంలోని పలువురు ప్రముఖ కళాకారులు సభకు హాజరైనారు.

శ్రీ పర్వతనేని విరయ్యచౌదరి, శ్రీ పుచ్చా సుబ్రహ్మణ్యశాస్త్రి యువతీ మండలి సహాయకార్యదర్శిని శ్రీమతి సత్తిరాజులక్ష్మి, శ్రీ పసల సూర్యచంద్రరావు, మొదలగువారు ప్రసంగించారు.

ద్వారం వాయుకు కుటుంబానికి ఈ సమావేశం తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ఒక తీర్మానము ఆమోదించారు.

హుజూరాబాద్ తాలూకాలో కళాశాల స్థాపనకు కృషి

కరీంనగరం, డిసెం 21

డిసెంబర్ 14వ తేదీన హుజూరాబాద్‌లో జరిగిన గ్రామసర్పంచులు మరియు ప్రముఖులు సమావేశమై అక్కడ కళాశాలను స్థాపించుటకై జరుగుచున్న కృషిగూర్చి సమీక్షించుకున్నారు. శ్రీ పి. నరసింగారావు-రాష్ట్ర శాసన పరిషత్ సభ్యుడు-శ్రీ జి. రంగారావు-భీమదేవరపల్లి పంచాయతీ సమితి అధ్యక్షులు-, శ్రీ కోరపల్లి గోపాలరెడ్డి, శ్రీ జగన్నాథ నాయుడు-అడ్వొకేటు మరియు హుజూరాబాద్ సర్పంచ్-, శ్రీ విశ్వనాథరెడ్డి -ముల్కనూరు-, శ్రీ రాంరెడ్డి -మెట్టుపల్లి-ముప్పగు వారు దర్శనంలో పాల్గొన్నారు.

శ్రీ కోరపల్లి గోపాలరెడ్డి గారు మాట్లాడుతు ఇంతవరకు 75 వేలరూపాయలివిరాళములు వసూలు చేయబడి అజాబాలో ఇమకట్టించ బడినవనియు, ఒక ఇటుకుంట గ్రామ పంచాయతీయే 75వేల రూపాయల విరాళ మొసంగుటకు వాగ్దానంచేసి ఇంతవరకు 50వేలు ఇచ్చినదనియు మిగతా 25వేలు ప్రజల నుండి వసూలు చేయబడినవనియు, రెండులక్షల రూపాయల మొత్తము వసూలు చేయ సంకల్పించితిమనియు, కొందరు కాలేజీని హుజూరాబాదులో పెట్టవలెనని కోరుచున్నారనియు, మరికొందరు జంబికుంటలో స్థాపించవలెనని కోరుచున్నారనియు, జంబికుంటలోనే స్థాపించుట సమంజసమనియెప్పుడు న్యాయముగయుండునని యు, ప్రభుత్వ అనుమతికై వేచియున్నామని యు అన్నారు.

ద్వితీయక్రికెట్ టెస్ట్ మూడవనాటి విశేషాలు:

ఉత్సాహ సాహ సాలతో సిలన్ ఆటగాళ్ల ముందంజ

మొదటి ఇన్నింగ్స్‌లో 280 పరుగులు; రెండవ ఇన్నింగ్సులో 3 వికెట్లకు 196 పరుగులు

హైదరాబాదు, డిసెం 21

ఇక్కడ ఫతేమైదాన్ క్రీడాస్థలిలో భారత - సింహళ క్రికెటుజట్ల మధ్య జరుగుచున్న రెండవ టెస్టులో నేడు మూడవరోజు ఆట అంతమయ్యేసరికి సింహళజట్టు తమ రెండవ ఇన్నింగ్సులో మూడువికెట్ల నష్టానికి 196 పరుగులు సాధించడంతో ఈపోటీజీవము పుంజుకొన్నది.సింహళజట్టు నాయకుడు మైకేల్ టిస్సెరా -62పరుగులు పోరులు-, స్టాన్లీ జయసింహ -82పరుగులు-12 ఫోర్లు-సాహసశైలిలో ఆడుతూ, నాల్గవ వికెట్టుకై ఇంకా అవుటుకాకుండా 115 నిమిషాలలో 126 పరుగులుచేయడము నేటి ఆటలో శ్లాఘనీయమైన విశేషము.

సింహళ క్రీడాకారులు తమ మొదటి ఇన్నింగ్సులో అంచి విరామ సమయమైనతరువాత మొదటి ఓవరులోనే 280 పరుగులకు అన్నివికెట్లు కోల్పోయారు. నిన్న ఆట అంతమయ్యేసరికి మూడువికెట్లకు 167పరుగులు సాధించిన సింహళజట్టు నేడు అంచినసమయానికి ఎనిమిది వికెట్లకు 280 పరుగులు సాధించియుండినది.

ఇంక 25 పరుగులు సాధించియుంటే "ఫాలోఆన్" తప్పియు లేదు. కాని

[మిగతా చివరి పేజీలో]

సిద్దిపేటలో కలప వర్తక సంఘం

సిద్దిపేట, డిసెం 21

ఈనెల 14వ స్థానిక కలప వర్తకులు సమావేశమై తమకుగల ఇబ్బందులను చర్చించి వాటిని పరిష్కరించుకొనుటకై సంఘమును యేర్పాటు చేసుకొనుటకై నిర్ణయించి ఈక్రింది కార్యవర్గమును ఎన్నుకొనిరి.

అధ్యక్షులు: శ్రీ ఎస్- గురు బా రెడ్డి; ఉపాధ్యక్షులు: శ్రీ అహమద్ అలి; కార్యదర్శి: శ్రీ వడ్డెపల్లి రామచంద్రం; సహాయ కార్యదర్శి శ్రీ. జానిమియాపటేల్; కోశాధికారి: శ్రీ సైహద్ కాలయ్య; కార్యవర్గ సభ్యులు:సర్వ శ్రీ పి-వి-శంకరయ్య, వి-విఠలపతి, ఎం-సుదర్శనం, కె- సాంబయ్య, ఫకీర్ బేగ్, ధర్మారావు పేట బాగయ్య.

పునర్నిర్మాణానికి వన్నె నిబంధన మినహాయింపు

చతుర్థ ప్రణాళికలో ప్రయివేటు పెట్టుబడిదారుల అద్వితీయపాత్ర

జమ్మూ-కాశ్మీర్‌కు 356, 357 సూత్రాలు వర్తింపునకు ఉత్తర్వు

న్యూఢిల్లీ, డిసెం 21

రాజ్యాంగ సూత్రాలు 356, 357 జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రానికికూడా వర్తింపజేసే ఉత్తర్వులకు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు జారీచేశారు.

370 సూత్రంకింద విడుదలైన ఈ ఉత్తర్వు, పై సూత్రాలు రాజ్యాంగ సవరణద్వారా వర్తింపచేయబడినందున అవసరమైనది.

కేరళ ఎన్నికలు:

ఏ పార్టీలోను కాంగ్రెసు పొత్తు కుదుర్చుకోదని కామరాజ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెం 21

కేరళ మధ్యంతర ఎన్నికల సందర్భములో ఏ రాజకీయ పార్టీతోను కాంగ్రెసు పొత్తు కుదుర్చుకొనబోదని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ విలేకరులు ప్రశ్నలకిచ్చిన సమాధానంలో సుస్పష్టముగా తెలియజేశారు.

పార్టీనుండి వైదొలకు వెళ్ళిన అసంతృప్తివర్గాన్ని తిరిగి పార్టీలోకి ఆకర్షించడానికి ప్రయత్నాలు జరగడంలేదని కూడ శ్రీ కామరాజ్ మరొక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

లోకసభనుండి డా॥ లోహియా సస్పెన్షన్

న్యూఢిల్లీ, డిసెం 21

ప్రముఖ సోషలిస్టు నాయకుడు డా॥ రామమనోహర లోహియాను లోకసభ మిగతా సమావేశాలకు హాజరుకాకుండా సస్పెండు చేసూ ఒక తీర్మానం ఆమోదించబడింది.

తాను చర్యలను ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని సభలో పరిశీలనకు చేపట్టనిచో తాను సభా కార్యక్రమాలను జరుగనివ్వనని డా॥ రామమనోహరలోహియా చెప్పిరింపులు ప్రదర్శించిన ఫలితంగా ఈ చర్య తీసుకోడం జరిగింది. డా॥ లోహియాను సస్పెండు చేయాలని ప్రతిపాదిస్తూ కాంగ్రెసు సభ్యుడు శ్రీ వి. సి. శుక్లా తెచ్చిన తీర్మానం 179 ఓట్లు అనుకూలముగా 32 ఓట్లు ప్రతికూలముగా పడ్డిలోక సభలో నేడామోదించబడింది.

ఈతీర్మానంఆమోదించబడినవెంటనే డా॥ లోహియా సభనుండి వెళ్ళిపోయారు. లోకసభలోని ఇతర సోషలిస్టు సభ్యులు శ్రీ మడిశెట్టి కాగి, శ్రీ మధులిమాయె, శ్రీ రాంసేవక యాదవ్, శ్రీ కిషన్ పట్నాయకు కూడా వాకౌట్ జరిపారు.

డా॥ లోహియా తెచ్చిన తీర్మానం విచారణ సమయ టో తెలియజేశారు. ప్రధానిని అందులో విమర్శిస్తున్నట్లున్నదని భావించబడుతున్నది.

(మిగతా చివరి పేజీలో)

కలకత్తా పారిశ్రామికులసభలో ప్రధాని శ్రీ శాస్త్రి విపులీకరణ

కలకత్తా, డిసెం 21

నాల్గో ప్రణాళికలో ప్రయివేటు పారిశ్రామిక రంగం నిమిత్తం ఉద్దేశించబడే పెట్టుబడిధనం మొత్తం పెట్టుబడి ధనంలో మూడోవంతుకన్నా కొంత హెచ్చుగానే ఉంటుందని ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి నేడిక్కడ ఉద్ఘాటించారు. వాణిజ్య పరిశ్రమల అసోసియేషన్ మండలుల వార్షిక మహాసభలో నేడు ప్రధాని శ్రీ శాస్త్రి ప్రసంగించారు.

ఏమైనప్పటికీ నాల్గో ప్రణాళికలో సామాన్య మానవుని అభ్యున్నతకలితం పట్ల పారిశ్రామ్యదృష్టి ఉండకతప్పదని ఈ సందర్భంలో ప్రధాని శ్రీ శాస్త్రి పర్యవసించారు. మరో పదేళ్ళ కాలవ్యవధిలో మన పరిశ్రమకు కనీస తీవ్రప్రయోజన సుఖ శాంతి సౌకర్యాలను సమకూర్చడమే మన ధ్యేయం. ఈ లక్ష్యసాధనకై దైనందినావసరాలగు కొనుగోలు సరుకులకు రెండిన పరిశ్రమల రంగంలోను, వ్యవసాయంలోను కూడా ప్రయివేటు పెట్టుబడిదారులు ప్రధాన పాత్రి నిర్వహించవలసి ఉంటుంది అని శాస్త్రి పేర్కొన్నారు.

వ్యవస్థీకృతమైన పరిశ్రమలకు సంబంధించి నాల్గో ప్రణాళికలో ప్రయివేటు పెట్టుబడిదారుల పాత్ర పారిశ్రామిక రంగంలోఉండే మొత్తం పెట్టుబడిలో దాదాపు సగం ఉంటుందని అశించబడుతున్నట్లు కూడా ప్రధాని శ్రీ శాస్త్రి తెలియజేశారు. ఇంత విస్తృతమైన పెట్టుబడి అవకాశాలతో తయారయ్యే నాల్గో ప్రణాళిక నిజంగా ప్రయివేటు రంగానికి ఒక ఛాలెంజివంటిదనీ, దేశంలో ఏమూలన ఎట్టి పెట్టుబడిఅవకాశమున్నా దాన్ని వినియోగించుకొని యావత్తు పెట్టుబడిని ప్రయివేటు రంగం సమీకృతం చేయాలని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి కోరారు.

పరిశ్రమల్ని క్రమబద్ధం చేయడానికి కేంద్రం గైకొంటున్న వివిధ చర్యలను గురించి ప్రస్తావిస్తూ శ్రీ శాస్త్రి ముఖ్యంగా కార్మికులపట్ల కొనుగోలు దార్లపట్ల సజావైన వైఖరిని అవలంబించేందుకే ప్రభుత్వం ఆయా చర్యలను గైకొంటున్నదని వివరించారు.

"విశ్వ విద్యాలయం స్థాపనకు సర్వవిధాల వరంగల్ అనుకూలమైన ప్రదేశం"

—శ్రీ డి. యస్. రెడ్డి

వరంగల్, డిసెం 21

చతుర్థ ప్రణాళికలో మన రాష్ట్రానికి కేటాయించిన విశ్వవిద్యాలయం నెలకొల్పడానికి వరంగల్లు అన్ని విధాల అనువైనదని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా॥ డి-యస్-రెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

కేంద్ర అధీనంలో ప్రారంభించబడిన ప్రాంతీయ యింజనీరింగ్ కళాశాల, ప్రసిద్ధిగాంచిన వైద్య కళాశాల, ఉపాధ్యాయ శిక్షణ కళాశాల ఇన్ని కలిగియుండటంవల్ల వరంగల్‌కు విశ్వవిద్యాలయాన్ని పొందే అర్హత ఉన్నదని ఆయన అన్నారు.

వరంగల్ ఆర్ట్సు సైన్సు కళాశాల విద్యార్థులు తమకు జరిపిన సన్మానములో ప్రసంగిస్తూ పట్టణములో ప్రత్యేక మహిళా కళాశాల ఏర్పాటుకు కృషిచేస్తున్న పురప్రముఖులు తమ ప్రతిపాదనను పునరాలోచించుకొనవలయునని శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

వ్యాధులనివారణ చర్య

న్యూఢిల్లీ, డిసెం 21

అడవులలో తయ, సుఖ వ్యాధులని అరికట్టేందుకు తగిన కార్యక్రమాలను అమలుజరిపేందుకై కేంద్ర ప్రభుత్వం, నిపుణులను ఆ ప్రాంతానికి పంపబోతున్నది. ఈకార్యక్రమాలను ప్రారంభించటానికి ఆరోగ్య శాఖ డైరెక్టరు జనరల్ కార్యాలయం శాఖాధికారులు, వచ్చేయేడు దేవంగిలో లభ్యతకు వెళ్ళుతారని అనుకుంటున్నారు.

పత్రికలలో పనిచేసే జర్నలిస్టేతర ఉద్యోగులకు తాత్కాలిక సహాయం

ఇందూర్, డిసెం 21

పత్రికా సంస్థలలో పనిచేసే జర్నలిస్టేతర ఉద్యోగస్తులు అందరికీ సరిగా 15 రూపాయలనుండి 5 రూపాయల వరకు మధ్యాంతర సహాయముకొరకు ప్రభుత్వానికి సిఫార్సు చేయవలయునని ఈ ఉద్యోగుల జేతన నిర్ణాయక సంఘము ఈనెల 12వ తేదీన కొంపాయిలో సమావేశమైనప్పుడు ఏకగ్రీవముగా నిర్ణయించింది. ఈ హెచ్చింపు గత మేనెల 1వ తేదీనుండేవర్తిస్తుంది.

వివిధ తరగతుల పత్రికలలో పనిచేస్తూ నెలకు 750 రూపాయల జేతనం పొందేవారి వరకూ ఈసహాయము ఉద్దేశించబడింది.

ఎ. వి. తరగతుల పత్రికలలో పనిచేసే వారికి 15 రూపాయలు, సి. తరగతిలో పనిచేసే వారికి 10 రూయలు, డి. తరగతిలో పనిచేసే వారికి 7-50 రూపాయలు ఇ. ఎఫ్. తరగతి పత్రికలలో పనిచేసేవారికి 5 రూపాయలు హెచ్చింపునకు లోబడు సిఫార్సు చేసింది.

ప్రస్తుతం దేశంలో ఉన్న అత్యధిక ధరల పరిస్థితిదృష్ట్యా పాఠకుల ప్రయోజనాలకు తమకు తమ ఉత్పత్తులు పరస్పరధరల్లో లభించే మార్గాలేమిటో ఆలోచించి అమలుజరిపే కార్యక్రమం కొంతవరకు పరిశ్రమలే స్వయంగా స్వీకరించాలని కూడా శ్రీ శాస్త్రి పర్యాటించారు.

గుప్తధనాన్ని వైటికితెచ్చి తీరుతామని కూడా ప్రధాని శ్రీ శాస్త్రి హెచ్చరించారు. ఇందుకయి గట్టి చర్యలు తీసుకోవాలి, అందరి సహకారాన్ని ప్రభుత్వం ఆశిస్తున్నది అని ఆయన అన్నారు.

శ్రీ శాస్త్రి తన ప్రసంగంలో అంతర్జాతీయ రంగములోచేర్పడిన మార్పులను వివరించారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితి క్లిష్టంగానే ఉంటున్నది- భారతదేశం శాంతిపతాకవాలాలే కృషిచేయవలసి ఉంటున్నది. మన శాంతియత్న ప్రయత్నాల ద్వారా ప్రధాన ప్రపంచ సమస్యల్ని పరిష్కరించగలమనే ఆశిస్తామని శ్రీ శాస్త్రి తెలియజేశారు.

ఈ సమావేశానికి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి.సి రాయ్ బిటిష్ హైకమీషనర్ సర్ లీగోబెయిర్ హాజరయినారు.

న్యూఢిల్లీ, డిసెం 21

1964 జులై 1 నుంచి 1964సెప్టెంబరు 30 లోగా 48మంది మాజీ సైనిక అధికారులకు రక్షణసేవల అనుసంధాన సంస్థద్వారా ఉద్యోగాలు సమకూర్చబడినాయి. ఇదే కాలములో 14 మంది మాజీసైనిక అధికారులను, కేంద్ర ప్రభుత్వము రాష్ట్రప్రభుత్వాల కింద ఉద్యోగాల కోసము ఎన్నిక చేయడం జరిగింది.

కార్మిక కంట్రాక్టు సహకార సంఘాలు

8 రాష్ట్రాలలో ఏర్పాటుకు కృషి

న్యూఢిల్లీ, డిసెం 21

కార్మిక కంట్రాక్టు, నిర్మాణ వ్యవహారాల సహకార సంఘాల జాతీయ సలహామండలి చతుర్థ సమావేశము నిన్న జరిగింది. ఈ సంఘాలు ఇంతవరకు సాధించిన అభివృద్ధిని గురించి వీటి భవిష్యదభివృద్ధి కార్యక్రమాలను గురించి చర్చించారు. కేంద్ర సమాజాభివృద్ధి, సహకారశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. దే తమ అధ్యక్ష ఉపన్యాసములో, పరిస్థితులు అనుకూలముగా ఉన్నచోట జిల్లా కొకటి చొప్పున మొత్తము ఎనిమిది రాష్ట్రాలలో ఇటువంటి సహకార సంఘాలు ఏర్పాటు చెయ్యడానికి తీవ్రకృషి జరగాలని అన్నారు. వీటి ఏర్పాటు నిమిత్తము ఎన్నిక చేసిన రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కేరళ, మద్రాసు, మహారాష్ట్ర, ఒరిస్సా, పంజాబు, రాజస్థాన్‌లు. ఈ రాష్ట్రాలలో ఆయా జిల్లాలలో ఇటువంటి సంఘాలకు సాంకేతిక, ఆర్థిక సహాయము వంటి ప్రత్యేక సౌకర్యాలు కల్పించవచ్చునని తమండలి అభిప్రాయపడ్డది.

చతుర్థ పంచవర్ష ప్రణాళిక ఆఖరు నాటికి దేశములో సుమారు 9,000 కార్మిక సహకార సంఘాలు ఏర్పాటు కాగలవని అంచనా వేస్తున్నారు. 1962-63 సహకార సంవత్సరము ఆఖరుకు 8409 కార్మిక సహకార సంఘాలు ఏర్పాటు అయ్యాయి. తృతీయ ప్రణాళికానికి వీటి సంఖ్య 5,000కు పెరుగుతుందని అంచనా వేయబడుతోంది. చతుర్థ ప్రణాళికా కాలములో అదనముగా 4,000 కార్మిక సహకార సంఘాలు ఏర్పాటు కావచ్చును.

ఆక్స్‌ఫామ్ విరాళాల ఉద్యమం: 1.2 లక్షల వస్తువులు లభ్యం

లండన్, డిసెం 21

విరాళాల సేకరణ సందర్భంలో "ఆక్స్‌ఫర్డు కామన్ వెల్త్ సహాయ సంఘం" కార్యాలయాలకు వచ్చిన కానుకలలో టెలివిజన్ పెట్టెలలో బంగారువస్తువులను గెలుచుకున్న మేరీలాండ్-పోటీ పరుగులో ఉపయోగించిన-బూట్లూ, విక్టోరియా కాలం నాటి హిమావృత దృశ్యాల లోహపుబొమ్మలూ ఉన్నవి. "ఆక్స్‌ఫామ్"కు సహాయపడవలసిన వదిగా "డెయిలీ మెయిల్" పత్రిక విజ్ఞప్తిని పురస్కరించుకుని ఈ బహుమతులు వస్తున్నవి. ఆకలి బాధితుల సహాయానికి నిధిని సేకరించే నిమిత్తం మళ్ళీ అమ్మడానికి తగిన 6,000 వస్తువులను సంతరించాలని సంకల్పించారు.

"ఆక్స్‌ఫామ్" ప్రతినిధి ఒకరు ఇట్లా చెప్పారు. "ఇప్పటికే 1,20,000వరకు మతులు వచ్చినవి. వీటి ధరలను నిర్ణయించి లండన్, ఆక్స్‌ఫర్డు, గిల్డ్‌ఫర్డు, చెల్టన్‌హామ్, లీడ్సులలోని మాదుకాణాలకు పంపిస్తున్నాము. పౌ8,000 లు చేసే వస్తువులను మాదుకాణాలు కిందటి వారం అమ్మినవి. ఇంకా ఎక్కువ వస్తువులను ఈవారం అమ్ముతకు కొంటున్నాము."

విలువైన నగలూ, మోటారు కార్లూ, ధేమ్స్‌నదిపై షికారు వెళ్ళ ఖానికి ఉపయోగపడే పడవల వంటివి కానుకగా వస్తున్నవి. వాటి ధరలను నిర్ణయించి దుకాణాలకు పంపుతున్నారు.

భూగోళ సంచారాన్ని వివరించే ప్రత్యేక పటుం

తయారీకి భూగర్భ శాస్త్రజ్ఞుల అంతర్జాతీయ మహాసభ యం

న్యూఢిల్లీ, డిసెం 21

యిక్కడజరుగుతున్న అంతర్జాతీయ భూగర్భ శాస్త్రజ్ఞుల మహాసభలో హిందూ మహా సముద్ర పరిశోధన కార్యక్రమాన్ని గురించి జరిగిన గోష్ఠిలో గంగానది లోయ హద్దుల ప్రస్తావన వచ్చింది. గంగానది బంగాళాఖాతంలో కలిసిన సంగమ స్థానమే గంగా నదీలోయ ప్రాంతం హద్దు కాదనీ, యింకా మరికొంత దూరం పాటు అది విస్తరించివుందనీ భూగర్భ శాస్త్రజ్ఞులు తమ అభిప్రాయం వ్యక్తపరిచారు.

యుగాలుగా భూగర్భ సంబంధాన్ని వివరించే ప్రత్యేక పటాలను రూపొందించాలని ప్రపంచ పటాల తయారీ సంఘం నిర్ణయించింది ప్రతిదేశమూ తమ భూప్రాంతానికి సంబంధించి యిట్టి ప్రత్యేక పటాలను రూపొందించాలని కూడా కోరడమయింది.

మెడగాస్కర్‌లో శిలా సముదాయాలను పోలిన శిలా సముదాయాలు భారత దేశంలో కాంగ్రా జిల్లాలో సిధీలీయిలో వుండడం ఆసక్తి జనకమని ఫ్రెంచి భూగర్భ శాస్త్రజ్ఞుడు డా॥ కాలిగ్నన్ యీ గోష్ఠికి సమర్పించిన ఒక వ్యాసంలో పేర్కొన్నారు.

చాంద్రమాన సంవత్సర మార్గశిర బహుళ చవితి రా 6-24 ఆశ్లేష రా 2-6 ప వ 3-52 మొ 5-20 వరకు ఉత్తరాయణ దే

(శాలివాహన శకము: 1-10-1886)
22-12-1964 మంగళవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

22 డిసెంబర్ 1964
మంగళవారము

ప్రయివేటు కళాశాలల అధ్యాపకులకు ప్రోత్సాహము

—×—

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని

ప్రయివేటు కళాశాలలలో పనిచేయుచున్న అధ్యాపకులు, ప్రయివేటు కళాశాలల పాలక వర్గాల సంయుక్త అధ్వర్యాన హైదరాబాదు నగరములో మూడు రోజులపాటు కాలేజియేటు ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్సు నిర్వహించబడినది; మొట్టమొదటిరోజు అనగా యీ నెల 19 న తేదీ సాయంత్రము విద్యావ్యవస్థ ఆదర్శాలను గురించి జరిగిన సమావేశములో ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ చింతామణి దేశ్‌ముఖ్‌గారు ప్రసంగించినారు. శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ గారు ఆర్థిక, పరిపాలనా విషయాలలో నేగాక విద్యా వైజ్ఞానిక రంగాలయందు గూడా అపారమైన అనుభవమును గడించిన మేధావి; విజ్ఞాని. యింతకు ముందు కొంతకాలంపాటు విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ అధ్యక్షులుగా శ్రీ దేశ్‌ముఖ్ పనిచేసినారు. అందుచేత శ్రీ చింతామణి దేశ్‌ముఖ్‌గారు విశ్వవిద్యాలయ విద్యను గూర్చి వెల్లడించెడి అభిప్రాయాలకు మన విద్యా సమస్యలమీద వారు ప్రకటించే ఆలోచనలకు మిక్కిలి ప్రాధాన్యమును యీయవలసియుండును.

రెండురోజుల క్రిందట హైదరాబాద్ నగరములో జరిగిన సమావేశమునందు శ్రీ దేశ్‌ముఖ్ చాలా చక్కని ప్రసంగము కావించినారు; విద్యావేత్తలయందు యీ ప్రసంగము ఆలోచనలను రేకెత్తించగలదని చెప్పవచ్చును. శ్రీ దేశ్‌ముఖ్ అభిప్రాయపడినట్లు సమావేశ నిర్వాకులు విద్యా వ్యవస్థ ఆదర్శాలకంటే విద్యా విధానపు గమ్యము అను విషయమును చర్చనీయాంశముగా యెన్నుకొన్నచో సముచితముగా నుండెడిది. మనకు స్వాతంత్ర్యము లభించి పద్దెనిమిది సంవత్సరాలు నిండుచున్నప్పటికిని యింకను దేశములో అక్షరాస్యుల సంఖ్య గణనీయముగా పెరుగనందుకు శ్రీ దేశ్‌ముఖ్ విచారాన్ని వ్యక్తముచేసినారు. అక్షరాస్యతా ఉద్యమములో ప్రధాన అంశమైన ప్రయోజన విద్యపట్ల మన విశ్వవిద్యాలయాలు యిప్పటివరకు యేమాత్రము శ్రద్ధ వహించలేదని గూడా ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ దేశ్‌ముఖ్ విమర్శించినారు; యీ అంశాన్ని మన విశ్వవిద్యాలయాలు జాగ్రత్తగా ఆలోచించగలవని ఆశించుచున్నాము. మన విశ్వవిద్యాలయాలు గమనించవలసిన మరొక సంగతి మూడవ తరగతి పోస్టు గ్రాడ్యుయేట్ల సమస్య; "మూడింట రెండవంతుల పరిజ్ఞానములేని మాస్టర్ల"ను తయారు చేయడములో ప్రయోజనములేదు; యింతకు ముందు మూడవ తరగతి వచ్చిన వారికి మరొక అవకాశమునిచ్చి పై తరగతి తెచ్చుకొనుటకు వీలు కలిగించడము యెంతో అవసరము.

ఇంతకుముందు మేము రెండు మూడు పర్యాయాలు ప్రయివేటు కళాశాలల అధ్యాపకుల సమస్యలను సత్వరముగా పరిష్కరించవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెప్పినాము; యీ విషయములో యిప్పుడు గూడా అదే అభిప్రాయాన్ని ప్రకటించుచున్నాము. శ్రీ డి. యస్. రెడ్డిగారు సూచించినట్లు ప్రయివేటు కళాశాలల అధ్యాపకులకు విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేయుచున్న ఆర్థిక సదుపాయాలు, సౌకర్యాలు సరిగా అందుచున్నవా లేవా అను విషయాన్ని పరిశీలించడానికి ఒక యంత్రాంగాన్ని రూపొందించడము సమంజసముగా నుండగలదు. దీనితోపాటు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ చెప్పినట్లు విశ్వవిద్యాలయ బోధనా కార్యక్రమాలయందు, పరిశోధనా కార్యకలాపాలయందు ప్రయివేటు కళాశాలల అధ్యాపకులకు ప్రవేశము కల్పించడము మరింత ప్రోత్సాహకరముగా నుండగలదు.

కర్నూలు జిల్లాలో రాష్ట్ర గవర్నర్ పర్యటన కార్యక్రమం

కర్నూలు, డిసెం 21

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ పట్టం తానుపిళ్ళై ఆయన సతీమణి శ్రీమతి పొన్నమ్మ తానుపిళ్ళై జనవరి 6వ తేదీ ఈజిల్లాలో పర్యటించనున్నారని తెలుస్తున్నది. జనవరి 6వ తేదీ సాయంత్రం 8గంటలకు వనపర్తినుండి కారులో కర్నూలుకు వస్తారు. జనవరి 7వ ఉదయం 8 30 గంటలకు జిల్లా అధికారులను అధికారులను స్థానిక ప్రభుత్వ అతిథి గృహం దగ్గర కలుసుకుంటారు 8-45గంటలకు జిల్లాపరిషత్తు సమావేశంలో పాల్గొంటారు. తర్వాత 9-15 గంటలకు కైర్లూటి ద్వారా శ్రీశైలం వెళ్ళగలరు. అదేరోజు సాయంత్రం 4గంటలకు శ్రీశైలంనుండి ప్రాకెట్టు ప్రాంతానికి వెళ్ళి తిరిగి 5-45కు శ్రీశైలం వస్తారు. జనవరి 9వ శ్రీశైలంనుండి ఉ 8-30 బయలుదేరి మహానందికి మధ్యాహ్నం 1గంటకు చేరుతారు. సాయంత్రం 4 గంటలకు పాణ్యంలో జిల్లాపరిషత్తు పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారు. జనవరి 9వ 10-25కు ఉదయం- కర్నూలునుండి వనపర్తి ద్వారా హైదరాబాదు వెళ్ళుతారు.

-స్వ. వి.-

ఆఫ్రేషియా దేశాలకు ఇండియా సహాయ పరిస్థితి

చైనా ప్రచారంవల్ల ఏమీ దెబ్బతినలేదని శ్రీ దినేశ్ సింగ్

న్యూఢిల్లీ, డిసెం 21

భారతదేశంనుండి ఎట్టిసహాయాన్ని ఆఫ్రేషియా దేశాలు పొందకుండా చైనా ఆదేశాల్ని పదేపదే కోరుతున్న విషయం తమకు తెలియదుగాని చైనా తనంతనుడే సాంకేతిక లేదా ఆర్థిక సహాయాన్ని పొందడం అభినందనీయమని ఆ దేశాలకు తెలుసున్నదని ఈవేళ లోకసభలో విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ తెలియజేశారు

చైనా ఇలా వ్యవహరిస్తున్నందువల్ల ప్రభావితమై భారతదేశం నుండి పొందే సహాయాన్ని తగ్గించాల్సిందిగా ఆఫ్రేషియాదేశాలేమీ పేర్కొనడము లేదని కూడా శ్రీ దినేశ్‌సింగ్ వివరించారు.

కర్నూలు- కడప కాలువలో స్నానం చేస్తూ విద్యార్థి గురి

కర్నూలు, డిసెం 20

కర్నూలు - కడప కాలువలో స్నానముచేస్తూ స్థానిక ఉస్మానియా కళాశాల విద్యార్థి శ్రీ జె. జయరాములు 1గంటకు శనివారము నాడు ప్రమాదవశాత్తు మునిగి చనిపోయారు. అతనిని రక్షించడానికి తోటి విద్యార్థులు పిరుపురు ప్రయత్నించారు కాని లాభము లేకపోయింది.

తొండయార్ పేటలో నూనెశుద్ధి కర్మాగారం

కోయంబత్తూరు, డిసెం 21

మద్రాసుకు ఏడు మైళ్ళ దూరంలోగల తొండయార్ పేటలో నూనెశుద్ధి కర్మాగారాన్ని ఏర్పరచవచ్చని అమెరికన్ నిపుణులు చేసిన సిఫారసు దృష్ట్యా ఈస్థలాన్ని ప్రభుత్వం నిశ్చయం చేసినది. తొండయార్ పేట నూనెశుద్ధి కర్మాగారం పబ్లిక్ రంగంలో ఏర్పరచబడు నాల్గవ కర్మాగారం కాగలదు. క్రితం వారం మద్రాస్‌లో అమెరికన్ నిపుణులు భారతీయ నూనె కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఈ నూనెశుద్ధి కర్మాగారం విషయమై సంప్రదించారు.

నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ సహకారముతో ఏర్పరచబడే ఈ కర్మాగారం మూడువేల ఎకరాల మాగాణిభూమిని ఆక్రమిస్తున్నది. వచ్చే సంవత్సరారంభంలో ఈ కర్మాగార నిర్మాణం చేపట్టబడుతుంది.

.....

కేశవ మెమోరియల్ స్కూల్ వ్యవహారాలపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు

హైదరాబాద్, డిసెం 21

బాగాయణగూడా కేశవ స్మారకోన్నత పాఠశాలలో ఫీజుల వసూలు అక్రమంగా జరుగుతున్నదనీ, ఉపాధ్యాయులు బాధపెట్ట బడుతున్నారనీ పేర్కొంటూ ఆ పాఠశాలకు చెందిన 14 మంది ఉపాధ్యాయులు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు. ప్రభుత్వం తక్షణంజోక్యం కలుగజేసుకొని అవకతవకలన్నింటినీ చక్కదిద్ది పాఠశాలను సక్రమమార్గంలో పెట్టేందుకు ప్రయత్నము చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

అసభ్యమైన పోస్టర్లు, నైతికవిలువలదిగజార్చే చలన చిత్రాలు

లోకసభలో శ్రీమతి ఇందిరాగాంధి వివరణ

న్యూఢిల్లీ, డిసెం 21

ప్రస్తుతం అమల్లోఉన్న చట్టాల ప్రకారం అభ్యంతరకరమైన పోస్టర్లను ప్రదర్శించే వారిపై తగు చర్యలు గైకొనవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం కోరుతున్నదని ఈవేళ లోకసభలో సమాచార ప్రసారశాఖా మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

అసభ్యంగాఉండే, అసహనీక ప్రోద్బలకంగాఉండే పోస్టర్లను గురించిన ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీమతి గాంధి ఈవిషయములో ప్రస్తుత చట్టాలను సవరించడము అవసరమో కాదో ఆలోచిస్తున్నామన్నారు.

ఇక ఫిలిం విషయమైతే ప్రేక్షకుల నైతిక స్థాయిని దిగజార్చే చలన చిత్రాన్ని ప్రదర్శించనియమని సెన్సార్సు బోర్డువారు హామీఇచ్చారని శ్రీమతి ఇందిరాగాంధి తెలిపారు.

ఫాతిమాజిన్నా గెలుపు ఖాయం

పోటీనుండి వైదొలగ లేందిగా అయూబ్‌ఖాన్‌కు గులాం అబ్బాస్ విజ్ఞప్తి

కరాచి, డిసెం 21

పాకిస్తాన్ ప్రతిపక్ష సమైక్య ఫ్రంట్ ప్రతినిధిగా పార్ అధ్యక్షపోటీ చేస్తున్న ఫాతిమా జిన్నాకు అనుకూలముగా పోటీనుండి విరమించాల్సిందిగా అయూబ్‌ఖాన్‌కు అమీర్ ప్రాంతపు ముస్లిం కాన్ఫరెన్స్ ప్రముఖుడు చౌధురీ గులాంఅబ్బాస్ విజ్ఞప్తి చేశాడు.

నిన్న ఈ విజ్ఞప్తిలో అబ్బాస్ ఒక తంతిని అయూబ్‌ఖాన్‌కు పంపాడు.

ఎన్నికలు స్వేచ్ఛగా సజావుగా జరిగేట్లయితే ఫాతిమాజిన్నా గెలవడం ఖాయమేనని కూడా గులాం అబ్బాస్ అన్నాడు.

జనవరి 2వ పాక్ అధ్యక్ష ఎన్నికలు జరుగనున్న విషయం పాఠకులెరిగినదే.

.....

కలకత్తాకు ప్రధాని రాక

కలకత్తా, డిసెంబరు 21

ప్రధాని శ్రీ లాల్ బహద్దర్‌శాస్త్రి ఈ ఉదయము విమానములో ఇక్కడికి చేరారు. విమానాశ్రయంలో ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, ఇతర మంత్రివర్గ సభ్యులు, పశ్చిమబెంగాల్ పి. సి. సి అధ్యక్షులు శ్రీ అతుల్య ఘోష్ భారత ప్రధానికి స్వాగతమిచ్చారు.

జాతీయపొదుపు నగర సలహా సంఘం ఏర్పాటు

నికింజాబాదు, డిసెం 21

నికింజాబాదు నేషనల్ సేవింగ్సు సిటి సలహాసంఘానికిగత వారంలో కీస్ గర్ల్సు హైస్కూలులోశంకుస్థాపన చేసినది. తొండయార్ పేట నూనెశుద్ధి కర్మాగారం పబ్లిక్ రంగంలో ఏర్పరచబడు నాల్గవ కర్మాగారం కాగలదు. క్రితం వారం మద్రాస్‌లో అమెరికన్ నిపుణులు భారతీయ నూనె కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఈ నూనెశుద్ధి కర్మాగారం విషయమై సంప్రదించారు.

నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ సహకారముతో ఏర్పరచబడే ఈ కర్మాగారం మూడువేల ఎకరాల మాగాణిభూమిని ఆక్రమిస్తున్నది. వచ్చే సంవత్సరారంభంలో ఈ కర్మాగార నిర్మాణం చేపట్టబడుతుంది.

.....

కేశవ మెమోరియల్ స్కూల్ వ్యవహారాలపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు

హైదరాబాద్, డిసెం 21

బాగాయణగూడా కేశవ స్మారకోన్నత పాఠశాలలో ఫీజుల వసూలు అక్రమంగా జరుగుతున్నదనీ, ఉపాధ్యాయులు బాధపెట్ట బడుతున్నారనీ పేర్కొంటూ ఆ పాఠశాలకు చెందిన 14 మంది ఉపాధ్యాయులు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు. ప్రభుత్వం తక్షణంజోక్యం కలుగజేసుకొని అవకతవకలన్నింటినీ చక్కదిద్ది పాఠశాలను సక్రమమార్గంలో పెట్టేందుకు ప్రయత్నము చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

పంతులు కొండాపురంలో మహిళా సంఘ స్థాపన

కరీంనగర్, డిసెం 21

ఇటీవల కరీంనగరం పంచాయతి సమితి ముఖ్యసేవిక శ్రీమతి సక్కుబాయిగారు పంతులు కొండాపురంలో కృషిచేసి 20 సభ్యురాండ్రతో కూడిన మహిళా సంఘము నేర్పాటు చేశారు

ఈ సంఘానికి శ్రీమతి జగదాంబ అధ్యక్షురాలుగాను, శ్రీమతి రామానుజబాయి ఉపాధ్యక్షురాలుగాను, శ్రీమతి సుజాత కార్యదర్శినిగాను, శ్రీమతి మధురమ్మ సంయుక్త కార్యదర్శినిగాను, శ్రీమతి లక్ష్మికోశాధికారినిగాను ఎన్నుకోబడినారు. గ్రామలక్ష్మిగా శ్రీమతి సనమాల గారెన్నికైనారు.

శ్రీమతి సక్కుబాయి -ముఖ్య సేవిక- స్త్రీల కార్యక్రమం, పిల్లల కార్యక్రమం గూర్చి ప్రసంగించారు.

ఈ సమితి పక్షమున రెండు నెలల క్రితమే మహిళల కొరకు ప్రత్యేకముగా వయోజన రాత్రి పాఠశాల నేకుర్తి గ్రామంలో స్థాపించబడిన దనియు, 25 మంది మహిళలు అక్షరాస్యులగుచున్నారనియు, శ్రీమతి శ్రీనివ్వం గోవిమ్మగారచ్చట టీచరుగా పని చేయుచున్నారనియు వారన్నారు.

ఈ సమితిలో చాలా గ్రామాలలో మహిళా సంఘాలు స్థాపించబడిన వనియు తోటపల్లి, నేకుర్తి, బొమ్మకల్, కొత్తపల్లి, జగిరాపేట తెజ్జంకి గ్రామాలలో గల మహిళా సంఘాలు చక్కగా నిర్వహింపబడుచున్నవనియు అన్నారు-

గత మాసంలో 28వ తేదీన సమితి కెందిన నెం 8 ప్లాయి సంఘ -ఎజ్యుకేషన్, మరియు సోషల్ ఎజ్యుకేషన్- సమావేశంలో తీసుకున్న నిర్ణయము ప్రకారంతోటపల్లిలో ఒకబాల విహార్ ఏర్పాటు చేయబడునని యు కొత్తపల్లిలో గ్రామతల్లుల శిక్షణ శిబిరమునేర్పాటుచేయ ప్రయత్నంలో నున్నామనియు వారు పకటించారు

.....

బొగ్గుగనిలో ప్రేలుడు

17 మంది మృతి

లిమా -పెరూ-, డిసెంబరు 21

ఇక్కడికి సమీపాన -ఆగ్నేయంగల సెరోడిపాస్కో నగరంవద్ద ఉన్న లొగ్గుగనిలో మెథేన్ వాయువు, లొగ్గుపొడి పేలిన ఒక ప్రమాదంలో నిన్న 57మంది గనికార్మికులు చనిపోయారు తీవ్రంగా గాయపడిన 35 గురిని ప్రమాదస్థలం నుండి తప్పించి భద్రతాస్థలానికి చేర్చారు.

గుజరాత్‌లో చలి చావులు

15 మంది మృతి

అహ్మదాబాద్, డిసెం 21

శీతంవారం అతిశీతలంవల్ల గుజరాత్‌లో 15 మంది మరణించారని తెలుపబడింది.

మారిషస్ స్వాతంత్ర్య సమస్య

బ్రిటన్‌తో సత్వర చర్చలు సాధ్యమని ప్రధాని అభిప్రాయం

లండన్, డిసెం 21

హిందూ మహా సముద్ర మధ్యంలో ప్రముఖ చెరకు ఉత్పత్తి కేంద్రమయిన మారిషస్ దీవి ప్రధాని డా॥ ఎస్. రాంగూలాం త్వరలోనే మారిషస్ స్వాతంత్ర్యానికై బ్రిటన్ ప్రభుత్వముతో చర్చలు సంభవమేనని గత రాత్రి యిక్కడ ప్రకటించాడు.

మారిషస్‌కు బైలుదేరుతూ డా॥ రాంగూలాం కామన్‌వెలు సంబంధాల కార్యదర్శితో కామన్ చర్చించానని మారిషస్‌లోని అన్ని పక్షాల వర్గాల వారూ సత్వరస్వాతంత్ర్యాన్ని కోరే పక్షంలో తనకేమీ అభ్యంతరం లేదనీ అన్నాడు.

మారిషస్‌ను 1810లో నెపోలియన్ యుద్ధకాలంలో బ్రిటన్ ఆక్రమించుకొనే ముందు అది వరుసగా పోర్చుగల్ హాలెండ్, ఫ్రాన్స్ పాలకుల్వాల అధీనములో ఉంది. బ్రిటిష్ పాలనలో కూడా ఫ్రెంచి ప్రభావం తొలగలేదు. యిప్పటికీ దీవిలో రెండు భాషలూ ప్రాచుర్యంలో ఉన్నాయి. మారిషస్ జనాభా 882 వేలు.

భారత దేశంలో చేపల పరిశ్రమ

ప్రపంచ రాజ్యాలలో ఇండియాది 10 వ స్థానం

న్యూయార్కు, డిసెం 21

చేపలు పట్టడంలో భారత దేశము ప్రపంచంలో పదవస్థానాన్ని ఆక్రమిస్తున్నది.

1963 లో భారత దేశం 1045 8 వేల టన్నుల చేపల పట్టినది. అంతకు క్రితం సంవత్సరం 978.9 వేల టన్నుల చేపలు పట్టబడినవి. 1958లో 1064.6 వేల టన్నుల చేపలు పట్టబడినవి. యీ తూకపు వివరాలన్నీ పచ్చి చేపలవి.

పెరూ అన్ని దేశాలకన్నా చేపలు పట్టడంలో అగ్రస్థానంలో ఉన్నది. 1963 లో 6901 8 వేల టన్నుల చేపలు ఈదేశంలో పట్టబడినవి.

వాస్కోడిగామాలో పోలీస్ కాల్పులు

ఒకరి మృతి, మరొకరికి గాయాలు

పాంజిమ్, డిసెం 21

ఇక్కడికి 26 మైళ్ళ దూరంలోగల వాస్కోడిగామాలో పోలీసులు జరిపిన కాల్పులవల్ల ఒకరు చనిపోయారు, మరొకరు గాయపడినారు.

ఇక్కడ ఒక నెలరోజులనుండి సమ్మె చేస్తున్న రేవు కార్మికులు ఎదురుతిరిగి శకటారుకార్లు, బస్సులమీద రాళ్ళు రువ్వుతున్నందున పరిస్థితులు అదుపు చేయడానికి పోలీసులు కాల్పులు జరపాల్సివచ్చింది. ఈ కార్మికులు రాళ్ళు రువ్వడంవల్ల గాయపడినవారిలో 11 మంది పోలీస్ వాళ్ళుకలరు. ఈ సంఘటన సందర్భంగా పోలీసులు 50 మందిని అరెస్టుచేశారు.

.....

అముక్తమాల్యదపై డా॥ అవధాని ప్రసంగం

హైదరాబాద్, డిసెం 21

దేశభాషలందు తెలుగులెస్సయని చాటిన శ్రీ కృష్ణదేవరాయలు "అముక్తమాల్యద" వ్రాసెననుట నిర్వివాదాంశము. కావ్యరచనకు పురికొల్పినది శ్రీ రంగేశ్వరస్వామి విష్ణుమహిమమును తెలుపు ఈ ప్రబంధంలో రాజనీతి ఋతువర్ణనల విషయాలలో రాయలు తమ నేర్పును ప్రకటించారు రాయలవారి శైలి సాధారణ జనులకు క్లిష్టంగా తోచినను, రసపోషణ కళాపోషణ మంచిమంచి జాతీయోక్తి సూక్తులతో, సాంఘిక పరిస్థితులతో దర్పణంలాంటిది ఇట్టిమహత్తర గ్రంథం ఆంధ్రమాతకు అపూర్వమైన ఆభరణం అని ఉస్మానియా విశ్వవిద్యాలయపు తెలుగు శాఖాధ్యక్షులు డా॥ దివాకర్ల వేంకటావధాని హైదరాబాద్ పాయం కళాగార తెలుగు పారస్వతసమితి సమావేశంలో ప్రసంగిస్తూ వివరించారు.

సమితి అధ్యక్షులు శ్రీ డి. వి. దామోదరరావు, డా॥ అవధానికి స్వాగతం చెప్పగా, హితవరి శ్రీ ఆరి వెటి కృష్ణమూర్తి పరిచయంచేశారు కార్యదర్శి నావడపల్లి వేణుగోపాల కృష్ణమూర్తి వందనసమర్పణతో సభ ముగిసింది.

కొత్త జర్మన్ కాన్సల్ జనరల్

మద్రాసు, డిసెం 21

కొత్త జర్మన్ కాన్సల్ - జనరల్ (జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్) శ్రీ రిచెల్ దంపతులకు గత గురువారం సాయంత్రం జర్మన్ కాన్సల్ డా॥ జోసెఫ్ హాఫిక్ స్వాగత మించారు. డా॥ రిచెల్ యిక్కడికి రావటంతో మద్రాసులోని జర్మన్ రాయబార కార్యాలయం హోదా కన్సలేట్ జనరల్ స్థాయికి పెరిగింది-

---

సమితినుండి కాశ్మీర్ కేసు ఉపసంహరణ

భారత దేశానికి అసాధ్యమని లోకసభలో శ్రీమతి లక్ష్మి మీనన్ వివరణ

న్యూఢిల్లీ, డిసెం 21

ఐక్యరాజ్య సమితిలోనుండి కాశ్మీరుకేసును ఉపసంహరించుకోడం భారత ప్రభుత్వానికి సాధ్యపడదని నేడు లోకసభలో విదేశాంగశాఖ మంత్రిణి శ్రీమతి లక్ష్మి మీనన్ తెలియజేశారు.

శ్రీ ప్రకాశ్ వీరశాస్త్రి ప్రశ్నకు జవాబిస్తూ శ్రీమతి మీనన్ వ్యక్తిగత ప్రధాని శ్రీ నెహ్రూ కూడా సమితి నుండి కాశ్మీరు సమస్యను ఉపసంహరించడం అసాధ్యమని చెప్పినసంగతి గుర్తుకుతెచ్చారు. ఐక్యరాజ్య సమితికి నివేదించబడి ఒకసారి సమితి అజెండాలో చేర్చబడిన అంశాన్ని ఉపసంహరించుకొనే విధానమేమీ సమితి నియమాలలోలేదని శ్రీ నెహ్రూ చెప్పి ఉన్నారు.

కాశ్మీరు సమస్యను సమితినుండి ఉపసంహరించ సాధ్యంకాదనీ ప్రత్యామ్నాయ పద్ధతి యేమిటంటే సమితి నుండి భారత దేశమే ఉపసంహరించుకోడమనీ నెహ్రూ ఇదివరకోసారి వివరించి ఉన్నారని శ్రీమతి లక్ష్మీమీనన్ వెల్లడించారు.

కాశ్మీరు సమస్యను పరిష్కరించడానికి సమితి వల్ల ఏమీ ప్రయోజనం ఉండదని ప్రభుత్వం అనుభవరీత్యా నిర్ధారించుకున్నదా అని శ్రీ హెచ్. సి. మహార్ ప్రశ్నించగా శ్రీమతి మీనన్ ఇండియా పాకిస్తాన్లమధ్య ఏ వివాదమైనా పరస్పర సంప్రదింపుల ద్వారా పరిష్కారం కావలసిందేనని సద్భావాలవనలనీ అంత మాత్రాన కాశ్మీరును సమితినుండి ఉపసంహరించుకోడం సాధ్యమని అర్థంకాదనీ వివరించారు.

....×

దక్షిణ వియత్‌నామ్‌లో ఉన్నత పాలక సంస్థరద్దు

పలుపురి అరెస్టు, సాయుధ దళాలసమితిఏర్పాటు

సైగాన్, డిసెం 21

దక్షిణ వియత్‌నామ్ సయినిక నాయకులు గత సెప్టెంబరులో ఏర్పరచిన 17గురు సభ్యుల ఉన్నత జాతీయ సమితిని రద్దుచేశారు. దేశమంతటా పెక్కుమంది విద్యార్థులు కార్మికులు రాజకీయ నాయకులు అరెస్టుచేయబడినారు.

కొత్తగా ఏర్పరచబడిన సాయుధ దళాలసమితి ఒక ప్రకటనను జారీ కాస్టు చేస్తూ తాము ప్రధాని ట్రాన్ వాన్ హాంగ్ మరియు సైన్యాధ్యక్షుడు ఫామ్‌ఖాకు సవ్‌ను బలపరుస్తున్నటుల స్పష్టపరచింది.

గతవారం ఏర్పరచబడినఈసాయుధ దళాలసమితికి లెఫ్టినెంట్ జనరల్ ఎన్‌గ్యుయన్‌ఖాన్ నాయకత్వం వహిస్తున్నారు.

.....

రెళ్లు ఢీకొని 50 మంది మృతి

మెక్సికోలో ప్రమాదం: మరో 75 మందికి గాయాలు

విల్లా హెర్మోసా -మెక్సికో- డిసెం 21

నిన్న ఇక్కడికి సమీపానగల సుబర్బన్ స్టేషన్‌లో రైళ్లు ఢీకొన్న ప్రమాదంలో 50 మంది చనిపోయారు, 75 మంది గాయపడ్డారు.

స్టేషన్‌లో నిలువబడి ఉన్న ఒక ప్యాసింజరు రైలుకు మరో గుడ్సు రైలువచ్చి ఢీకొన్నది.

గడిపెద్దాపురం ఉన్నత పాఠశాల భవనం

మెదకు జిల్లాపరిషత్తుఅధ్యక్షునిచే ప్రారంభోత్సవం

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, డిసెం 21

జోగిపేట పంచాయతి సమితిలో నున్న గడిపెద్దాపురం జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాల మాతృసమితి ప్రారంభోత్సవము ఈ నెల 11 వ మెదకు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పి. జగపతిరావుచే జరుపబడినది. ఉత్సవమును మూడీ పర్వంను శ్రీగంగావిఠల్ నిర్మించారు.

శ్రీజగపతిరావు మాట్లాడుతూమన దేశములో విద్యార్థులు తక్కువగా ఉన్నారనీ ప్రభుత్వ విద్యాప్రణాళికాన్ని వినియోగించుక

కర్నూలులో తంతి, తపాలా వారోత్సవాలు

కర్నూలు, డిసెం 21

కర్నూలు పట్టణ తంతి తపాలా వారోత్సవాలు శ్రీ వేలాల కొండయ్య అధ్యక్షతన జరిగినవి. సూపరింటెండెంటు శ్రీ వి. సుబ్రమణ్యం ప్రారంభిస్తూ తంతి తపాలాశాఖ నిర్వహిస్తున్న సేవను తెలిపినారు. చెలిఫోను డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ జి. సుబ్రమణ్యం మాట్లాడుతూ కర్నూలు పట్టణంలో త్వరలో సెడయల్ సిస్టంను ప్రారంభిస్తామని తెల్పారు. పట్టణ పోస్టాఫీసు పోస్టుమాస్టరు శ్రీ వి. కృష్ణమూర్తి స్వాగతం తెల్పారు.

తొలి భారత హైడ్రోగ్రాఫిక్ నౌక "దర్శక్"

జల ప్రవేశోత్సవం

న్యూఢిల్లీ, డిసెం 21

